ప్రజాశక్తి
శనివారం 13 డిసెంబరు 2025
5
శ్రీకాకుళం

రబీకి 2379 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

రబీకి సంబంధించిన మొక్కజొన్న, వరి, ఇతర పంటలకు అవసరమైన యూరియాను జిల్లాకు కేటాయించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి కె.త్రినాథస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. పంట విస్తీర్ణాన్ని బట్టి మండలాల్లోని రైతుసేవా కేంద్రాలు, పిఎసిఎస్, డిసిఎంఎస్ కేంద్రాలు, ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు యూరియాను సజావుగా సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రిటైల్ కేంద్రాల్లో 2,379 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉన్నట్లు తెలిపారు. రైతులు సమీపంలోని రైతుసేవా కేంద్రాలు, పిఎసిఎస్, డిసిఎంఎస్, ప్రైవేటు దుకాణాలను సంప్రదించి యూరియాను పొందవచ్చని సూచించారు.

కదంతొక్కిన అంగన్‌వాడీలు

- కలెక్టరేట్ వద్ద మహా ధర్నా
- భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, హెల్పర్లు
- కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నం
- అడ్డుకున్న పోలీసులు

కలెక్టరేట్ ఎదుట బైఠాయించిన అంగన్వాడీలు

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు కదం తొక్కారు. కలెక్టరేట్ వద్ద శుక్రవారం చేపట్టిన మహా ధర్నాకు భారీగా తరలివచ్చారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు ఉదయం తొమ్మిది గంటలకే కార్యకర్తలు, సహాయకులు ఆర్‌అండ్‌బి బంగ్లా జంక్షన్ వద్దకు చేరుకున్నారు. అక్కడ్నుంచి ప్రదర్శనగా కలెక్టరేట్ వరకు వెళ్లి అక్కడ బైఠాయించి తమ నిరసన తెలిపారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు, గ్రాట్యుటీ అమలు, మెనూ ఛార్జీలు పెంచాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. అధికారులను కలిసేందుకు కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ధర్నా వద్దకు ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వచ్చి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీనివ్వడంతో ఆందోళన విరమించారు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.కళ్యాణి, డి.సుధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెరిగిన ధరలకనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. డిఏ రాని స్కీమ్ వర్కర్లకు రెండేళ్లకోసారి వేతనాలు పెంచాల్సిన అవసరమున్నా, ఆరేళ్లుగా పెంచకుండా గత ప్రభుత్వంతో పాటు కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో 4687 మినీ అంగన్వాడీ కేంద్రాలు మెయిన్ కేంద్రాలుగా మార్చినా, వారికి ఇంతవరకు పెరిగిన వేతనాలు ఇవ్వలేదని తెలిపారు. మిగిలిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ నిబంధనలు రూపొందించాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యాన్ని నివారించి అర్హులకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో అంగన్వాడీ సెంటర్లను విలీనం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం అంగన్వాడీ సెంటర్లకు నష్టం చేస్తుందని చెప్పారు. ఐసిడిఎస్ స్థాపన లక్ష్యానికి విరుద్ధంగా యాప్‌ల పేరుతో పోషకాహారాన్ని లబ్ధిదారులకు దూరం చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఐసిడిఎస్‌కు కేంద్ర ప్రభుత్వం అరకొర నిధులను కేటాయించడం వల్ల మాతా శిశు మరణాలు తగ్గించడం మందకొడిగా సాగుతోందన్నారు. నిధులను తగినంత స్థాయిలో పెంచాలని కోరారు.

హామీలు అమలు చేయాలి

వేతన సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు 2023 డిసెంబరు నుంచి 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం 2024 జూలైలో వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని మినిట్స్ ఇచ్చిందని గుర్తుచేశారు. అధికారంలోకి రాగానే వేతనాలు పెంచుతామని ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు వాగ్దానం చేశారని, గ్రాట్యుటీ ఇస్తామని టిడిపి ఎన్నికల ప్రణాళికలో పేర్కొందన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు అదిగో, ఇదిగో అని చెప్పడం తప్ప ఆచరణలో వేతనాలు పెంచలేదని విమర్శించారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అన్ని యాప్‌లు కలిపి ఒక యాప్‌గా మార్చాలని, ఎఫ్.ఆర్.ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 164 సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ రూపొందించి అమలు చేయాలన్నారు. ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని, ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వడంతో పాటు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు ఆయిల్, కందిపప్పు పరిమాణం పెంచాలని కోరారు.

అనంతరం అధికారులను కలిసేందుకు అంగన్వాడీలు కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసులు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ధర్నా వద్దకు ఐసిడిఎస్ పీడీ ఐ.విమల వచ్చారు. సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీనిచ్చారు. స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి సంయుక్త సమావేశం వేస్తామని తెలిపారు. ధర్నాకు సిఐటియు జిల్లా నాయకులు ఎ.సత్యనారాయణ, ఎన్.వి రమణ, ఆర్.ప్రకాశరావు, బి.మురళి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సింహాచలం సంఘీభావం తెలిపారు. ధర్నాలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎన్.హైమావతి పి.లతాదేవి, జె.కాంచన, వి.హేమలత, ఆర్.చంద్రమౌళి, కె.వి హేమలత, లక్ష్మి, ఆర్.అప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లోకి వెళ్లకుండా అంగన్వాడీలను అడ్డుకుంటున్న పోలీసులు

పొందూరు ఖాదీకి జి.ఐ గుర్తింపు

ప్రజాశక్తి - పొందూరు

ప్రపంచ ఖ్యాతి సాధించిన పొందూరు ఖాదీకి భౌగోళిక గుర్తింపు (జియోగ్రాఫికల్ ఇండికేషన్) లభించింది. ఈమేరకు వాణిజ్య, పరిశ్రమల శాఖ పరిధిలోని భౌగోళిక సూచికల రిజిస్ట్రీ పొందూరు ఖాదీకి జిఐ టాగ్ నంబర్ 1049 కేటాయిస్తూ శుక్రవారం ఉత్తర్వులు వెలువరించింది. ఇంతవరకు బాస్మతి బియ్యం, డార్జిలింగ్ తేయాకు, కాంచీపురం పట్టుచీరలు, పోచంపల్లి చీరలు (2005), మైసూరు పట్టు, కొండపల్లి, నిర్మల్ బొమ్మలు, మైసూర్ శాండల్ సబ్బు.. ఇలా కొన్ని ఉత్పత్తులకు మాత్రమే భౌగోళిక గుర్తింపు ఉండగా.. ఇకపై పొందూరు ఖాదీ కూడా ఆ జాబితాలో చేరింది. దీని ద్వారా చట్టపరమైన గుర్తింపు, పొందూరు తప్ప.. ఈ తరహా విధానంలో ఇతరులు చేసే నకిలీ ఉత్పత్తులను అరికట్టే అవకాశం ఉంది.

ఒక్కో ప్రాంతంలో తయారయ్యే, ఉత్పత్తి అయ్యే కొన్ని రకాల వస్తువులకు సహజంగా ఒక నాణ్యత ఉంటుంది. అదే వాటి ప్రత్యేకతగా నిలుస్తుంది. ఆ విశిష్టతను దృష్టిలో ఉంచుకొని.. వాటికి మరింత ప్రాధాన్యత ఇచ్చే విధంగా 'ది జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ ఆఫ్ గూడ్స్ (రిజిస్ట్రేషన్ అండ్ ప్రొటెక్షన్) యాక్ట్ 1999ను ఏర్పాటు చేశారు. ఈ చట్టం కింద ప్రత్యేకమైన భౌగోళిక ప్రాంతం నుంచి వచ్చే ఉత్పత్తులకు భౌగోళిక గుర్తింపు వర్తిస్తుంది. తద్వారా మిగిలిన ఉత్పత్తుల కన్నా మేలైనవిగా, విలువైనవిగా భౌగోళిక గుర్తింపు పొందిన వస్తువులు నిలుస్తాయి. ఇందుకోసం భోగోళిక సూచికల రిజిస్ట్రీ అనేక దఫాలుగా క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేస్తుంది. నాణ్యతని అన్ని దశల్లో పరీక్షిస్తుంది. ప్రజల్లో ఉన్న ఆదరణను సైతం పరిగణనలోకి తీసుకుంటుంది. మన దేశంలో అనేక విలువైన, అంతరించిపోయే దశలో అనేక ఉత్పత్తులు ఉన్నా కొద్ది వస్తువులు మాత్రమే ఈ తరహా భౌగోళిక గుర్తింపు సాధించగా.. అందులో పొందూరు ఖాదీకి చోటు దక్కింది.

2020లో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పొందూరులో పర్యటించారు. ఆ సందర్భంగా పొందూరు ఖాదీ గురించి తెలుసుకున్నారు. ఇక్కడ నిర్మలా సీతారామన్‌తో అప్పటి శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పొందూరు ఖాదీ ఖ్యాతిని వివరిస్తూ.. జి.ఐ టాగ్‌ను కేటాయించాలని కోరారు. పార్లమెంట్‌లోనూ రామ్మోహన్ నాయుడు దీనిపై ప్రస్తావించారు. తాజాగా జిఐ ట్యాగ్ ప్రకటన వెలువడడంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పొందూరు ఖద్దరుకు జి.ఐ గుర్తింపు రావడంతో భవిష్యత్‌లో మరింత ఖ్యాతి సంపాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కోటి సంతకాల ఉద్యమంలో పాల్గొనాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో అందరూ పాల్గొనాలని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 15న నగరంలోని టౌన్‌హాల్‌లో కోటి సంతకాల ప్రజా ఉద్యమం, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన పత్రాలతో కూడిన కోటి సంతకాల ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపిస్తామన్నారు. సమావేశంలో వైసిపి టెక్కలి

మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల పురుషోత్తం, రాష్ట్ర పొందర, కూరాకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

భావనపాడులో మత్స్యకారులతో సమావేశమైన అధికారులు

ఫిషింగ్ హార్బర్ నిర్మించాలి

ప్రజాశక్తి - సంతబొమ్మాళి

భావనపాడులో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపట్టి, మత్స్యకారుల తరతరాల కల నెరవేర్చాలని మత్స్యశాఖ అధికారులను మత్స్యకారులు కోరారు. భావనపాడు, మంచినీళ్లపేట, దేవునల్తాడ, గెద్దలపాడు గ్రామాల మత్స్యకారులతో మత్స్యశాఖ, పోలీసులు, ఇతర శాఖల అధికారులు సమావేశం నిర్వహించారు. మత్స్యకార ప్రతినిధులు మాట్లాడుతూ మూలపేట పోర్టు పనుల వల్ల వేట తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. సుమారు మూడు వేల కుటుంబాలు జీవనోపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం ఐదు నుంచి 10 గంటల వరకు డ్రైజింగ్ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. భావనపాడులో పోర్టు పనుల సమయంలో వేసిన ఇసుక మేటలను తొలగించాలని కోరారు. ఏడాది నుంచి అవి వేటకు ఆటంకం కలిగిస్తున్నాయని వివరించారు. మత్స్యకారుల సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ జెడి సత్యనారాయణ హామీనిచ్చారు. సమావేశంలో టెక్కలి ఎఫ్ఎల్ఓ ధర్మరాజు పాత్రో, మెరైన్ సిఐ రాము, నౌపడ ఎస్ఐ నారాయణస్వామి, మత్స్యకార ప్రతినిధులు ఆదినారాయణ, ప్రకాష్, అడ్డ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి - బూర్జ

అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని రాష్ట్ర పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించడం లేదన్నారు. విఆర్ఓలు సచివాలయాల్లో ఉండకుండా తమ సొంత పనులపై తిరగడం సరికాదన్నారు. సచివాలయ సిబ్బంది కూడా ఆలసత్వం వహిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. దీనివల్ల ప్రజలకు అనుకున్న సేవలు అందడంలో జాప్యమవుతోందన్నారు. ఇకనైనా అధికారులు, సిబ్బంది తమ పద్ధతులు మార్చుకోవాలని సూచించారు. పిఎసిఎస్‌లో రూ.12 కోట్లు గోల్‌మాల్ అయిందని, అది ఎలా జరిగిందో వివరాలు తెలియాల్సి ఉందన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది గ్రామాల్లో సర్వే నిర్వహించి ప్రజలకు సకాలంలో వైద్యసేవలను అందజేయాలని సూచించారు. ఏయే గ్రామాల్లో ఎంతమందికి వైద్యసేవలు అందించారో జాబితా తయారు చేయాలని ఆదేశించారు. తోటవాడ గ్రామంలో హోమియో వైద్యం అందడం లేదని గ్రామస్తులు తన దృష్టికి తీసుకొచ్చారని, దీనికి గల కారణాలపై ఆరా తీయాలని ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రతిరోజూ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ బాల్యవివాహాలు జరుగుతున్నాయని, దీనిపై ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాల వల్ల అనర్థాలను వివరించి నివారణకు కృషి చేయాలన్నారు. పలు శాఖల పనితీరుపై సమీక్షించారు. ఎంపిపి కర్నెన దీప అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు, జెడ్‌పిటిసి బి.రామారావు, వైస్ ఎంపిపి బి.సూర్యారావు, ఎంపిడిఓ తిరుపతిరావు, తహశీల్దార్ వై.వి పద్మావతి, కె.నాగేశ్వరరావు, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మహేశ్వర రెడ్డి

వ్యక్తిత్వ వికాస శిక్షణ అందించాలి

ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ప్రజలతో మర్యాదగా, నిస్వార్థంగా వ్యవహరించే విధంగా సమగ్ర వ్యక్తిత్వ వికాస శిక్షణ అందించాలని ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి అధికారులకు సూచించారు. ఇటీవల ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థుల శిక్షణా కార్యక్రమం నిర్వహణపై జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత కానిస్టేబుళ్లపై ఉంటుందన్నారు. అందువల్ల అభ్యర్థులకు క్రమశిక్షణ, ప్రజా సేవాభావం, నూతన సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాల్లో బలోపేతం చేసే విధంగా శిక్షణ ఉండాలని సూచించారు. అభ్యర్థులకు వసతి, నాణ్యమైన భోజన సదుపాయాలు అందించాలన్నారు. ప్రతిరోజూ ఫిజికల్ ట్రైనింగ్‌తో పాటు యోగా వంటి శిక్షణా తరగతులు నిర్వహించాలని స్పష్టం చేశారు. నూతనంగా అమలవుతున్న చట్టాలు, పోలీస్ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. నేర పరిశోధనలో ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ కె.వి రమణ, డిఎస్పీలు సిహెచ్.వివేకానంద, డి.లక్ష్మణరావు, సిఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తల కోసం
epaper.prajasakti.com

అర్హులకు ఎంఐజి లేఅవుట్‌లో గృహాలు

ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాశక్తి - పలాస

పేద, మధ్యతరగతి, ఉద్యోగులకు టౌన్‌షిప్‌లో గృహాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంఐజి లేఅవుట్ వేసిందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస సబ్ ట్రెజరీ కార్యాలయం ఆవరణలో ఎంఐజి లేఅవుట్-2 లాటరీని శుక్రవారం తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరికీ ఎంఐజి ఇళ్లు అందిస్తున్నామని చెప్పారు. లేఅవుట్-1లో రాని లబ్ధిదారులకు లేఅవుట్-2లో ఇచ్చిన మాట ప్రకారం జాయింట్ కలెక్టర్‌తో సంప్రదింపులు చేసి అవకాశం కల్పించామన్నారు.

240 కేటగిరీలో 130, 150 కేటగిరీలో నలుగురిని ఎంపిక చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు సమాచారం అందించి రిజిస్ట్రేషన్ ప్రక్రియకు కావల్సిన ఏర్పాటు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ వి.దుర్గారావు, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ పి.విఠల్, మున్సిపల్ కమిషనర్ ఇ.శ్రీనివాసులు, టిడిపి నాయకులు ఎల్.కామేశ్వరరావు, జి.సూర్యనారాయణ, డొక్కరి శంకర్, డి.శ్రీకాంత్, సుడా పిఒ అమర్నాథ్, ఎపిఒ కృష్ణ, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మోహన్, వెంకటేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లాటరీ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిరీష

ఎన్‌జిఒ అసోసియేషన్ పట్టణ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ పట్టణ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. నగరంలోని ఎన్‌జిఒ హోంలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఆర్.వేణుగోపాల్, సహాయ ఎన్నికల అధికారిగా ఎ.జె.ఎం రాధాకృష్ణ వ్యవహరించారు. ఎన్‌జిఒ అసోసియేషన్ పట్టణాధ్యక్షునిగా బి.శ్రీనివాసరావు వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. కార్యదర్శిగా బి.నవీన్, అసోసియేట్ అధ్యక్షులునిగా ఎన్.ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కె.లక్ష్మణరావు, ఐ.చిట్టిబాబు, వైకుంఠం, యశోదను ఎన్నుకున్నారు. నిర్వాహక కార్యదర్శిగా డి.రాజ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా బి.మధుసూదనరావు, ఎ.రవికుమార్, పి.జగన్నాథరావు, షబీనా బేగం, వి.రేవతి, డి.సుజాత, కోశాధికారిగా కె.వి నారాయణరావు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు మూడేళ్ల పాటు ఈ పదవుల్లో ఉంటారని ఎన్నికల అధికారి ఆర్.వేణుగోపాల్ తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం, కార్యదర్శి చల్లా శ్రీనివాస్, జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ చౌదరి పురుషోత్తం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సాయిరాం

ఆర్థిక భారం లేకుండా ఆరోగ్య సంరక్షణ

అరసవల్లి : ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రతిఒక్కరూ నాణ్యమైన ఆరోగ్య సేవలను పొందేలా చూడడమే విశ్వజనీన ఆరోగ్య పరిరక్షణ దినోత్సవం ప్రధాన లక్ష్యమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు స్పష్టం చేశారు. శ్రీకాకుళం రూరల్ మండలంలోని సింగుపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎఎన్ఎంలకు, ఇతర సిబ్బందికి శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యం కోసం చేసే ఖర్చుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా పెద్ద సంఖ్యలో ప్రజలు తీవ్ర పేదరికంలోకి నెట్టబడుతున్నారని, కనీసం సగం మందికి ఇప్పటికీ అవసరమైన వైద్య సేవలు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ జి.ఇందిరాప్రసాద్, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ లిల్లీ పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT SRIKAKULAM
H.M.O.P.No.34/2025

Between:-
Ganja @Yajjala Joshna, W/o.Yajjala Ramesh Kumar, D/o. Manikyala Rao, aged about 29 years, R/o.Door No.12-75, Metturu Bit-II, Neradi post, Kotturu mandal, Srikakulam district, Aadhaar No.351390911279, phone number: 7093664477 .....PETITIONER
And:-
Yajjala Ramesh Kumar, S/o.Late Appalanaidu, aged about 35 years, presently residing at Door No.1-94, Bit-II, R&R colony, Metturu village and post, Kotturu mandal, Srikakulam district .....RESPONDENT

To,
Respondent:
Yajjala Ramesh Kumar, S/o.Late Appalanaidu, aged about 35 years, presently residing at Door No. 1-94, Bit-II, R&R colony, Metturu village and post, Kotturu mandal, Srikakulam district

NOTICE

Please take this notice that the above matter is posted to **26-12-2025** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court on **26-12-2025 at 10.30 A.M.,** either in person or through an Advocate without fail and file your objections if any, otherwise the matter will be decided in your absence.

// By Court Order //
D. T. MANI CHANDAN
Advocate for Petitioner,
Srikakulam,
Cell: 8919146438, 9290629041.

పక్కా ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - ఆమదాలవలస

పక్కా ఇళ్ల నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరైన అనుమతి పత్రాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రారంభంలో అప్పటి ముఖ్యమంత్రి కే.శే ఎన్.టి రామారావు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఐదు సెంట్ల భూమిని మంజూరు చేసి పక్కా ఇళ్లను అందించారని తెలిపారు. ఆ తర్వాత చంద్రబాబు నాయుడు హుదూద్ నిధులతో 512 ఇళ్లను నిర్మించి పేదలకు అందజేశారని చెప్పారు. జగ్గుశాస్త్రులపేట వద్ద 522 టిడ్కో ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్లను పూర్తి చేయకుండా పక్కన పెట్టేసిందని విమర్శించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీకి పనులను పూర్తి చేసి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం సొంతంగా ఇళ్లు కట్టుకునే వారికి రూ.1.75 లక్షలను మంజూరు చేసిందని, అందులో కేంద్ర ప్రభుత్వ వాటాయే రూ.1.50 లక్షలు అని తెలిపారు. రూ.25 వేలను మాత్రమే మంజూరు చేసిందన్నారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ హయాంలో మరో మూడు వేల ఇళ్లను నిర్మించి అర్హులకు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రమాకాంత్, మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి, టిడిపి సీనియర్ నాయకులు మొదలవలస రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ తమ్మినేని గీత, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పిఎసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి తదితరులు పాల్గొన్నారు.

పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి
www.prajasakti.com



వినతిపత్రం అందజేస్తున్న ప్రసాద్, రైతులు

ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి- కొత్తూరు

ధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల తహశీల్దార్ కార్యాలయ అధికారులకు రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ధాన్యం కొనుగోలులో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, మిల్లర్లు రైతుల నుంచి అధికంగా వసూలు ఆపాలని, ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరకు అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులు పరిష్కారం చేయాలని, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు జోక్యం చేసుకుని రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు నాయకులు గేదెల మన్మధ రావు, సింహాచలం, సోమేష్, శివ, చిరంజీవి, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న చందనం

ఆపదలో అండగా..

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- కవిటి

అనుకోని ఆపదలో మృత్యువాత పడ్డ గొండ్యాలపుట్టుగకు చెందిన బైరెడ్డ రమేష్ కుటుంబానికి దాతలు అండగా నిలుస్తున్నారు. రమేష్ దయనీయ పరిస్థితి వివరిస్తూ ప్రజాశక్తి 'మావయ్య.. నాన్నేరి' అంటూ కథనాన్ని ప్రచురించింది. అందులో భాగంగా ఇప్పటికే చాలామంది దాతలు రమేష్ కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. ఆ కోవలోనే జల్లుపుట్టుగకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పూడి చందనం శుక్రవారం ఉదయం రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు. తనవంతుగా రూ.5వేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గురు చిన్నారులతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రమేష్ భార్య మోహినికి దాతలు అండగా నిలవాలని కోరారు. ముఖ్యంగా ఆపద సమయంలో ఆ చిన్నారుల భవిష్యత్‌కు మార్గం చూపించిన 'ప్రజాశక్తి' పత్రికకు అభినందించారు. కార్యక్రమంలో ఎంపిటిసి చందాన పూర్ణచంద్రరావు, పాతిన వెంకటరావు, దుద్ది కృష్ణారావు, బైరెడ్డ రవి, దుద్ది రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్



మాట్లాడుతున్న వెంకటరమణ

పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ అడిగిన మూడు ప్రశ్నలకు బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పలేక వందేమాతరం, నెహ్రూ కోసం తప్పుగా మాట్లాడి కప్పగంతులు వేస్తుందని అఖండ భారతీయ బహుజన సమితి జాతీయ అధ్యక్షుడు కాని వెంకటరమణ డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఇవిఎం మిషన్లు ఎందుకు వాడుతున్నారు, ఎలక్షన్ కమిషన్ కమిటీలో సిజెఐని ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రశ్నలు కావని, 145 కోట్ల మంది దేశ ప్రజల మనోభావాలు ప్రశ్నలు వాటికి సమాధానం చెప్పాలన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత 2014 నుంచి 2025 డిసెంబర్ వరకు చూస్తే ఆహార వస్తువులు, మందులు విపరీతమైన ధరలు పెరిగి ప్రజలు జీవనం కష్టంగా మారిందన్నారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోతే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వల్ల బడుగు, బలహీనవర్గాల వారికి దూరమయ్యారని అంతమాత్రాన వారి దేశభక్తిని కించపరచడం సమంజసం కాదన్నారు.

మాట్లాడుతున్న డివిజనల్ పంచాయతీ అధికారి రమణ

ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి- పలాస

పంచాయతీల్లో ఇంటిపన్ను వసూలు వేగవంతం చేయాలని టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి రమణ కార్యదర్శులకు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ పద్ధతిలో ఇంటి పన్నులు వసూలు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీ పరిధిలో ఉన్న పరిశ్రమలు, వాణిజ్య సముదాయాల నుంచి పన్నులు వసూలు చేయాలన్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాలను ఈనెల చివరిలోగా వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వామిత్వ సర్వే సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి

ప్రజాశక్తి- వజ్రపుకోత్తూరు

విద్యార్థులు చదువుతో పాటు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి గ్రీన్స్ పోటీల క్రీడా జ్యోతిని వెలిగించి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాకారులు స్నేహభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ శాఖ అధ్యక్షులు పి.విఠల్, పాఠశాల కమిటి చైర్మెన్ బమ్మిడి లక్ష్మీపతి, ఎంపిటిసి ప్రతినిధి బమ్మిడి మోహనరావు, మాజీ సర్పంచ్ దువ్వాడ జయరాం చౌదరి, చక్రధర్, అప్పారావు, ఉపేంద్ర, నీలారావు, కిరణ్, ఎంపిడిఒ రమేష్ నాయుడు, ఎంఇఒ వెంకటరమణ, హెచ్ఎం టి.హేమారావు, పీడీలు పైల గజేంద్ర, జె.నారాయణ, తవిటయ్య తదితరులున్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

కార్పొరేషన్‌కు ధీటుగా మున్సిపాలిటీ అభివృద్ధి

ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాశక్తి- పలాస

జిల్లాలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీని కార్పొరేషన్‌కు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని, పార్టీలకు అతీతంగా వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస – కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ నగర్‌లో రూ.15 లక్షలతో సిసి రోడ్లు, కాలువ, కీర్తి రాయి చెరువు వద్ద రూ.10 లక్షలతో కాలువ, పద్మనాభపురం కాలనీలో రూ.9.50 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న సిసి రోడ్లు, కాలువలు నిర్మాణ పనులకు ఆమె శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలో కోట్ల వ్యయంతో సిసి రోడ్లు, కాలువల పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. సుమారు రూ.50 లక్షల వ్యయంతో కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించామన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉద్దానం మంచి నీటి ప్రాజెక్టు ద్వారా మున్సిపాలిటీకు తాగునీరు అందించామన్నారు. వచ్చే

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శిరీష

ఏడాది ప్రారంభం నాటికి కాశీబుగ్గ రైల్వే వంతెన పూర్తి చేసి పట్టణ ప్రజలకు కానుకగా అందిస్తామన్నారు. ఫిబ్రవరి నుంచి కేంద్రీయ విశ్వవిద్యాలయం తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, సైని వల్లభ, మాజీ కౌన్సిలర్ సైని కవిత, వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, రామకృష్ణ, పైల చక్రధర్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి- కవిటి

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మండలస్థాయి ఈగల్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.సింహాచలం నాయుడు మాట్లాడుతూ రోజురోజుకు పార్టీల సంస్కృతి పెరుగుతోందని, దాంతో యువతలో మాదకద్రవ్యాల వినియోగం అధికమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల నడవడికపై కళాశాలలు జాగ్రత్తగా పర్యవేక్షించాలని, అవసరమైతే కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. అనంతరం లీగల్ క్లబ్ కన్వీనర్ బి.శ్రీనుబాబు, కో-కన్వీనర్ జి.విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ పిఒ జె.పాపారావు మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు ఎందుకు దూరంగా ఉండాలి, వాటివల్ల వచ్చే అనర్థాలు వివరించారు. అంతేకాకుండా ప్రతి కళాశాలలో దీనిపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో కెజిబివి, మోడల్ కాలేజీ, కళ్యాణి, ఎస్‌విజె, బిఎస్ఆర్ కళాశాలల ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కవిటి : మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సింహాచలం నాయుడు

సైకిల్‌యాత్ర విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- రణస్థలం

మాట్లాడుతున్న సిఐ అవతారం

సమాజాన్ని గంజాయి, మాదకద్రవ్యాల ముప్పు నుంచి పూర్తిగా విముక్తి కల్పించడానికి చేపడుతున్న 'అభ్యుదయం సైకిల్ యాత్ర' ఈనెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు రణస్థలం మండల కేంద్రం రామతీర్థం జంక్షన్ నుంచి ఘనంగా ప్రారంభమవుతుందని జె.ఆర్.పురం సిఐ ఎం.అవతారం శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా జె.ఆర్.పురం సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. యువత భవిష్యత్ కోసం, శక్తివంతమైన సమాజం కోసం చేపడుతున్న ఈ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

విద్యార్థినితో మాట్లాడుతున్న ఎంఇఒ చిన్నారావు

ఫలితాల మెరుగుకు ప్రణాళిక అవసరం

నందిగాం : పదోతరగతి ఫలితాలు మెరుగుపడేందుకు ప్రత్యేక ప్రణాళిక అవసరమని మండల విద్యాశాఖ అధికారి ఎ.చిన్నారావు అన్నారు. మండలంలోని లగిడాసుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు పదోతరగతి విద్యార్థులకు అమలవుతున్న వందరోజుల కార్యాచరణ ప్రణాళికను సమీక్షించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల ప్రణాళికపై ఇన్‌ఛార్జి హెచ్ఎం కుర్మాన దాలయ్యతో చర్చించారు. గతేడాది ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థి షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయమని, ఈసారి కూడా అవార్డుకు ఎంపిక కావాలని కోరారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించారు. పథకం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తులసీప్రసాద్, గోవిందరాజు, బెందాలం రత్నం, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్ల ఇష్టారాజ్యం

ప్రజాశక్తి- జి.సిగడాం రూరల్

ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు ఉల్లంఘనతో కూటమి ప్రభుత్వంలో వరి పండించిన రైతన్నలకు కష్టాలు తప్పడం లేదు. తేమ శాతం 15.5 ఉన్నప్పటికీ రైతుల నుంచి క్వింటాకు సుమారు 10 కేజీలు అదనంగా తీసుకున్నారని పాలఖండ్యాం రైతులు పొందూరు మండలం తండ్యాం వద్ద శ్రీనివాస ఎంఆర్ఎం రైస్‌మిల్ యాజమాన్యాన్ని రైతులు ప్రశ్నించగా మీకు నచ్చినచోట చెప్పుకోమని యాజమాన్యం అన్నారని రైతులు వాపోయారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన మిల్లర్లదే రాజ్యమైపోయిందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

నేడు జాతీయస్థాయి సప్తమి నాట్యోత్సవం

అరసవల్లి : శివశ్రీనృత్య కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు రఘుపాత్రుని శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం బాపూజీ కళామందిర్‌లో సప్తమి నాట్యోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన మృదంగ విద్వాంసుడు ఎన్.రఘునందన్‌కు జీవిత సాఫల్య పురస్కారం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సాంస్కృతి కార్యక్రమాల్లో ఒడిశా, తెలంగాణ, కేరళకు చెందిన నృత్య కళాకారులు పాల్గొంటారని ఈ సందర్భంగా నృత్య ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

సమస్యలపై సిఎంకు వినతి

మెళియాపుట్టి: మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బొచ్చు ప్రసాదరావు శుక్రవారం సిఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. కోసమాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యలను సిఎంకు వివరిస్తూ పలు అభివృద్ధి పనుల కోసం విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం, అదనపు తరగతి గదుల ఏర్పాటు, విద్యార్థుల కోసం క్రీడాస్థలం అభివృద్ధి అవసరాలను వివరించారు. దీనిపై సిఎం స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ప్రసాదరావు తెలిపారు.



సిఎం చంద్రబాబుతో ప్రసాద్

విద్యార్థులకు ప్రోత్సాహం

టెక్కలి: మండలంలోని తలగం ఎట్ నౌపడా ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన ఎస్ఎ-1 పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బిగ్ హెల్ప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు శుక్రవారం అందించారు. పాఠశాల హెచ్ఎం అమ్మనమ్మ చేతులమీదుగా 50 మంది విద్యార్థులకు వాటర్ బాటిళ్లు అందించినట్లు అసోసియేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ బొడ్డేపల్లి విద్యావతి తెలిపారు. కార్యక్రమంలో అవార్డు డైరెక్టర్ అప్పారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు మహాసభలకు నేతాజీ

టెక్కలి: వచ్చే ఏడాది జనవరి 3, 4, 5 తేదీల్లో గుంటూరులో జరగబోయే ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొన్నందుకు పెద్దసాన ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బొడ్డేపల్లి నేతాజీ ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రపంచ తెలుగు మహాసభల ఆహ్వాన కమిటీ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. సమ్మేళనంలో పాల్గొన్న నేతాజీ కవి సమ్మేళనంతో పాటు, గజల్ గీతాలు, ఆలాపన తదితర కార్యక్రమాల్లో పాల్గొనున్నారు.

భూమి హద్దులు గుర్తింపు

ప్రజాశక్తి- పొందూరు

స్థానిక మేజరు పంచాయతీ జోగన్నపేట గ్రామానికి చెందిన నేదిరి ఆదిలక్ష్మి తనకు చెందిన భూమికి హద్దులు చూపించాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార విభాగం (పిజిఆర్ఎస్)లో నవంబర్ 14న చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. సర్వే నంబర్ 400 నుంచి 406 వరకు వివిధ సబ్ డివిజనల్‌లో రెండున్నర ఎకరాలు భూమి ఉందని, దీనికి సంబంధించి హద్దులు నిర్ణయించి తమకు అప్పగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు భూమిని సర్వేచేసేందుకు తహశీల్దార్ ఆర్.వెంకటేష్, సర్వేయర్ తులసీ గణపతి, సిబ్బంది గ్రామానికి వెళ్లారు. ఇక్కడి గ్రామస్తులు రెండున్నర ఎకరాల్లో 30 సెంట్లు స్మశాన వాటిక స్థలం ఉందని, దశాబ్దాలుగా ఇక్కడ భూమి మాదేనంటూ గ్రామస్తులు తీవ్రస్థాయిలో తహశీల్దార్‌ను అడ్డుకున్నారు. ఈమేరకు తహశీల్దార్ గ్రామస్తులతో మాట్లాడుతూ ఈ సర్వేనెంబర్లలో భూమికి సంబంధించి మీదగ్గర దస్త్రాలు ఉంటే తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతానికి ఇక్కడ రెండున్నర



సర్వే వద్ద గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

ఎకరాల భూమిని గుర్తించడం జరిగిందని పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించాల్సి ఉందని తహశీల్దార్ గ్రామస్తులకు వివరించారు. ప్రస్తుతం ఇక్కడ గుర్తించిన భూమికి సంబంధించి చుట్టుపక్కల గల రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయిస్తామని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తుగా పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఆమదాలవలస సిఐ పి.సత్యనారాయణ, ఎస్ఐ వి.సత్యనారాయణ, పోలీసు బలగాలతో ఫిర్యాదుదారుని సర్వే నంబర్ల ప్రాప్తికి భూమికి హద్దులు నిర్ణయించారు.

పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

పార్కును సుందరంగా తీర్చిదిద్దాం

ప్రజాశక్తి- పలాస

వైసిపి ప్రభుత్వం ముత్యాలమ్మ పార్కును అభివృద్ధి చేయకుండా విస్మరించిందని, కూటమి ప్రభుత్వంలో పార్కును సుందరంగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. స్థానిక ముత్యాలమ్మ కోనేరు వద్ద రూ. 20 లక్షలతో ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్లును శుక్రవారం ఆమె ప్రారంభించారు. అనంతరం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిరీష, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం ద్వారా పార్కు సుందరంగా తయారైందన్నారు. చిన్నారులు ఆటలు, పెద్దలు వాకింగ్ చేసుకొనేందుకు వీలుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో లోడగల కామేశ్వరరావు, పీరుకట్ల విఠల్, గురిటి సూర్యనారాయణ, సవర రాంబాబు, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, దడియాల నర్సింహులు, దువ్వాడ శ్రీకాంత్, ఎం.నరేంద్ర చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటాం

ప్రజాశక్తి- పోలాకి

మండలం, కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, ప్రజల కోసం నిరంతరం అందుబాటులోనే ఉంటామని తెలియజేశారు. నియోజవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడమే కాకుండా ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: పట్టణంలోని ఎమ్మెల్యే కూన రవికుమార్



పోలాకి : అర్జీని స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ పాల్గొని నాలుగు మండలాలు, మున్సిపాలిటీకి చెందిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తమ్మినేని శ్రీనివాసరావు, పివికె రాజు, టి.వి.రమణ, పూర్ణారావు, మురళీధర్ యాదవ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

పుస్తకావిష్కరణ చేస్తున్న చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలకా రాజ్యలక్ష్మి, కమిషనర్ రమేష్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరంలో మున్సిపాలిటీ పరిధిలో గల మెప్మా విభాగంలో చైర్‌పర్సన్ పి. రాజ్యలక్ష్మి, కమీషనర్ రమేష్ ఆధ్వర్యంలో శ్రీస్వేచ్ఛవతి దేవీమాత పట్టణ సమాఖ్య జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. పురపాలక సంఘంలో ఉన్న 31 స్లం లెవెల్ ఫెడరేషన్‌తో పాటు స్వేచ్ఛావతి దేవీమాత పట్టణ సమైక్య నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షరాలుగా కె.సుధారాణి, ఉపాధ్యక్షులుగా వి.శ్రీదేవి, కార్యదర్శి ఢిల్లేశ్వరి బిసాయి, సహాయ కార్యదర్శి కె.మమతా, .కోశాధికారి చెవూరు గాయత్రిని ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నుకోబడిన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు ఇతర నాయకులు, కమిషనర్ చేతులమీదుగా మెప్మా అవనీ పుస్తక ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతి దివ్య, లాభాల స్వర్ణమణి, టిడిపి టౌన్ సెక్రటరీ ఎన్.కోటి, వార్డు కౌన్సిలర్లు ఆసి లీలారాణి, మెప్మా టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ బోర భాస్కర రావు, ఐబి బి.రామారావు, సిఒ సంతోష్, డిఇఒ శ్రీను, అర్‌పిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు గణిత క్విజ్ పోటీలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ప్రముఖ గణిత శాస్త్రవేత్త, మేధావి శ్రీనివాస్ రామానుజం 138వ జయంతి పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోలిగాం ఆవరణలో మండల, మున్సిపాలిటీలో గల అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల మధ్య ఇచ్ఛాపురం మండలస్థాయి గణిత క్విజ్ పోటీలను హెచ్ఎం రాజం ప్రమీల కుమారి ప్రారంభించారు. 16 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్విజ్ పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు నగదు బహుమతిని హిందీ ఉపాధ్యాయుడు నరేంద్రనాథ్ పట్నాయక్ తల్లిదండ్రులు వెంకుమహంతి సూర్యనారాయణ పట్నాయక్, రమణమ్మ జ్ఞాపకార్థంగా అందిస్తున్నారు. విజేతలకు హెచ్ఎం, హిందీ ఉపాధ్యాయుడు చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమం గణిత ఉపాధ్యాయులు జ్యోతి, రామ్మోహన్, రేణుకా, చంద్రవదన,

విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న అధ్యాపకులు

ఫర్హాన షేక్ ఆధ్వర్యంలో జరిగింది. క్విజ్ మాస్టర్‌గా స్థానిక పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు పాపారావు ఉన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, అమిత బెహరా, శ్రీనివాస్ పూండి, రాజు, మినుచంద్ర, నీలిప్, రాజ్యలక్ష్మి, భవాని, ఉప్పాడ పాపారావు, కోటేశ్వరరావు, దేవకీ, వాణి, స్వప్నరాణి, సుప్రభ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డైరెక్టర్ నాగేశ్వరరావు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఐతమ్‌లో నిర్వహించిన ఎంటిఎ-2025 రెండవ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ మెటీరియల్స్ ఫర్ టెక్నాలజికల్ అప్లికేషన్స్ ఇంటిగ్రేటింగ్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విజయవంతంగా ముగిసిందని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సుకు వివిధ దేశాల

ఐతమ్‌లో ముగిసిన ఐసిఇఎంటి

నుంచి పరిశోధకులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామిక నిపుణులు పాల్గొని తాజా పరిశోధనలు, అభివృద్ధి చెందుతున్న పదార్థాలు, ఎఐ డేటా సైన్స్ అన్వయాలు వంటి అంశాలపై 188 పేపర్లు అందగా, 110 పేపర్లును ఎంపిక జరిగాయి. పరిశోధనా పత్రాలను సమర్పించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ విశ్వవిద్యాలయం విజయనగరం డైరెక్టర్ డా. జి. స్వామినాయుడు హాజరై విద్యార్థులు, పరిశోధకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎమ్‌టిఐ -2025 వంటి అంతర్జాతీయ సదస్సులు ఇంజినీరింగ్ విద్యకు నూతన దిశలను చూపుతున్నాయన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎల్ఎల్ నాయుడు, ప్రిన్సిపాల్ డా. ఎ. ఎస్. శ్రీనివాసరావు, డీన్ డా. డి. శ్రీరాములు, డా బి వి రమణ, డా నరేష్ తంగుడు, డా రత్నమణి, డా ఎమ్ రమణయ్య, డా జయంతి, డా సంతోషకుమార్ పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో విద్యార్థిని మృతి

ప్రజాశక్తి- కంచిలి

గంగోత్రి (ఫైల్)

మండల కేంద్రంలోని బలియాపుట్టుగ కాలనీకి చెందిన సాలీన గంగోత్రి అలియాస్ తనూజ

ప్రజాశక్తి
www.prajasakti.com

పిఒకు సమస్యను వివరిస్తున్న కిరణ్ కుమార్

గిరిజన సమస్యలపై పిఒకు వినతి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌కు గిరిజన సమస్యలను మండల జనసేన నాయకులు కిరణ్ కుమార్ గురువారం వినతిపత్రం ద్వారా తెలియజేశారు. పాతపట్నం ఎమ్మెల్యేమామిడి గోవిందరావు ఆదేశాల మేరకు గిరిజన సేన నాయకుడు లక్ష్మీపురం కిరణ్ కుమార్ ఐటిడిఎ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలో ఎదురవుతున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా శిథిలావస్థకు చేరిన డిఆర్ డిపో భవనాలు, రైతులకు ఉపయోగపడే చెక్‌డ్యామ్‌లు, తాగునీటి సమస్యలు వంటి అంశాలను ప్రధానంగా వివరించారు. ప్రజాధర్బార్‌లో పాల్గొన్న పిఒ వినతిపత్రాన్ని స్వీకరించి వెంటనే స్పందించారు. అక్కడికక్కడే సంబంధిత అధికారులను పిలిపించి, తక్షణమే ఫీల్డుకు వెళ్లి ఎస్టిమేట్లు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సవర రాజు, సింహాద్రి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కళింగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రాజేష్

ప్రజాశక్తి- టెక్కలి

రాజేష్

ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డోకి రాజేష్ నియమితులయ్యారు. ఈ మేరకు కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజుల నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఇటీవల డైరెక్టర్‌గా టెక్కలికి చెందిన గోవిందరావును నియమించారు. అయితే ఈ నియామకం వివాదాస్పదం కావడంతో ఆయనను తప్పించి డోకి రాజేష్‌ను నియమించారు. కళింగ కార్పొరేషన్ డైరెక్టుగా రాజేష్‌ను నియమించడంతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు అభినందనలు తెలియజేశారు. తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు. రాజేష్ నియామకంపై కళింగ కోమట్ల పట్టణ సంఘ అధ్యక్షులు లాడి శ్రీనివాస్, బంగారం, వెండి వర్తకుల సంఘం అధ్యక్షులు బెలూశొంఠి నగేష్, సంఘ సభ్యులు తంగుడు విష్ణు, జామి నరసింహమూర్తి తదితరులు రాజేష్‌ను అభినందించారు.

చెత్త సంపద కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంపిఒ

చెత్త సంపద కేంద్రాలు తనిఖీ

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని గంగరాజుపురం, పెద్దలక్ష్మీపురం గ్రామాల్లోని చెత్త సంపద కేంద్రాలను శుక్రవారం ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా పరిశీలించారు. శానిటేషన్, డ్రైనేజీ వ్యవస్థల పనితీరును ఆయన సమీక్షించారు. గ్రామాల్లో పరిశుభ్రతపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వండే ప్రాంతం పరిశుభ్రత, నిర్వహణ విధానాలు తదితర అంశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బి. ఉదయ్‌కుమార్, హెచ్‌ఎం డి.తిరుమలరావు, కార్యదర్శి వాసుదేవరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సచివాలయం ప్రారంభం

టెక్కలి రూరల్: స్థానిక మేజర్ పంచాయతీలో సచివాలయం-2 శనివారం 3 గంటలకు వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభిస్తున్నట్లు కోటబొమ్మాళి ఎఎంసి చైర్మన్ బగాది శేషగిరిరావు తెలిపారు. అలాగే బాలిక ఉన్నత పాఠశాలలో ఆట స్థలం శంకుస్థాపన, ఆర్‌డిఒ కార్యాలయంలో సమావేశ కార్యాలయం ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

'ఉజ్వల'ను సద్వినియోగం చేసుకోవాలి

ఇచ్ఛాపురం: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ కనెక్షన్లు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి యూత్ అధ్యక్షులు బోర యువరాజు అన్నారు. స్థానిక ఇండియన్ ఇండియన్ గ్యాస్ ఆఫీస్‌లో ఈదుపురం లబ్ధిదారులకు ఏజెన్సీ యజమాని వజ్రపు వెంకటేష్ చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో ఈదుపురం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలిస్తున్న రామారావు తదితరులు

రోడ్డు పనులు పరిశీలన

ప్రజాశక్తి- కంచిలి

మండల పరిధిలోని ఆదివారం సంత నుంచి వయా కేసరపడ మీదుగా అర్జునపురం వెళ్లే రోడ్డుతో పాటు గొల్ల కంచిలి నుంచి గోపకేళీ వరకు నాబోర్డు నిధులతో నిర్మిస్తున్న తారు రోడ్డు పనులను శుక్రవారం స్థానిక టిడిపి మండల అధ్యక్షుడు మాదిన రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డు నిధులు రూ.2 కోట్ల 40 లక్షలతో ఈ రహదారి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత రహదారుల నిర్మాణాలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో బొడ్డ హరిబాబు, మన్మథరావు పాల్గొన్నారు.

యువత ఆదర్శవంతంగా నిలవాలి

సినీ నటుడు నారాయణమూర్తి

ప్రజాశక్తి- పొందూరు

యువత ఆదర్శవంతంగా నిలవాలని అందుకు విద్య ఎంతగానో దోహదపడుతుందని సినీ నటుడు, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి అన్నారు. స్థానిక మానసవేణి పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో ముచ్చటించారు. విద్య కేవలం పుస్తకానికి పరిమితం కాదని నిజాయతీ, గౌరవం, నైతిక విలువలు నేర్పుతుందని దీనికై క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. విద్య మనలోని ఆత్మవిశ్వాసాన్ని పెంచి భవిష్యత్‌కు సిద్ధం చేస్తుందని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నప్పుడు వారి జీవితంలోని ఇతర అంశాలపై బాధ్యత వహించడం సులభమవుతుందని అన్నారు. అంతేకాకుండా లక్ష్యసాధనలో మన జీవితంలో విజయం సాధించడానికి పునాది వేస్తుందన్నారు. యూనివర్సిటీ, పేపర్ లీక్ చిత్రాలు విడుదల కానున్నాయని

విద్యార్థులతో మాట్లాడుతున్న నారాయణ మూర్తి

వీటిని విద్యార్థి దశలో యువతకు సందేశాన్ని ఇచ్చే అంశంపై తీయడం జరిగిందని తెలిపారు. మీరంతా తల్లిదండ్రులతో కలసి ఈ చిత్రాలను తప్పనిసరిగా చూడాలన్నారు. విద్యార్థులతో ముచ్చటించి, కరచాలనం తీసుకుని, ఆశీర్వదించి సందడి చేశారు. ఈయనతో పాటు మానసవేణి పాఠశాల హెచ్‌ఎం మాచర్ల కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు ఐక్యతతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

సమాజంలో జర్నలిస్టులు ఒక వర్గంగా ప్రత్యేక ముద్రపడి సమిధులు అవుతున్నారని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. శుక్రవారం పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ప్రింట్ మీడియా జర్నలిస్ట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజాపక్షమేనని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన పాత్ర పోషిస్తున్నప్పటికీ పాత్రికేయులపై కొంతమంది తప్పుడు ప్రచారాన్ని చేపడుతున్నారని, అటువంటి తప్పుడు ప్రచారాలను ఈ సందర్భంగా వారు ఖండించారు. నేడు జర్నలిస్టులు కొత్త సవాళ్లు ఎదుర్కొంటున్నారన్నారు. వార్తలను సకాలంలో పాఠకులకు చేరవేయడంలో జర్నలిస్టులు పాత్ర మరింత పెరిగిందన్నారు. సమాజంలో ఉన్న సమస్యలను వెలికి తీసే వారందరూ జర్నలిస్టులేనని అభిప్రాయపడ్డారు.

జూనియర్ కళాశాల మైదానంలో సమావేశమైన జర్నలిస్టులు

పాత్రికేయుల ఆధ్వర్యంలో ఈనెల 21న ఆదివారం సమావేశాన్ని నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు జి.ప్రసాదరావు, కె.వి.రమణ, శంకర్, టి.అప్పలనాయుడు, వై.శ్రీనివాసరావు, అప్పల నాయుడు, జి.రమణారావు, అన్నెపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు చట్టాలు

ప్రజాశక్తి- పలాస

మహిళలపై అత్యాచారాలు జరగకుండా చూడాలని జిల్లా జెండర్ డిపిఒ గౌరి అన్నారు. పలాస స్త్రీనిధి భవనంలో మండల మహిళా సమైక్య ఎపిఎం జాంబవతీ ఆధ్వర్యంలో జండర్ సోషల్ యాక్షన్ కమిటీపై సిసిలు, విఒఎలు, ఇసి సభ్యులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాయన్నారు. అత్యాచార కేసుల్లో కఠినమైన చర్యలు తీసుకుంటామని, మహిళల రక్షణ కోసం జాతీయ మహిళా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పార్వతి. ధనలక్ష్మి, కుర్మారావు, ప్రసాదరావు,

మాట్లాడుతున్న డిపిఒ గౌరి

కె.గోవిందు, అప్పలనరసమ్మ, ఎంఎంఎస్ అధ్యక్షులు జి.శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి- కవిటి

మండలం గొర్లెపాడు యూనిట్‌కు చెందిన ఖాజురు గ్రామంలో రైతులకు శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. అందులో భాగంగా కోడిగుడ్డు-నిమ్మరస ద్రావణం తయారీపై రైతులకు శిక్షణ ఇచ్చారు. గ్రామంలో బీఆర్‌సి సెంటర్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో డిఎంఎంటి తులసయ్య ద్రావణం తయారీ విధానం వివరించారు. ముందుగా 100 నిమ్మకాయల రసంలో 12 గుడ్లు మునిగేలా వేసి 15 రోజులు ఉంచాలన్నారు. తరువాత వడబోసి దాంట్లో 250 గ్రాముల బెల్లం కలిపి సీసాల్లో నింపుకోవాలని సూచించారు. ఆ తరువాత పావులీటర్ ద్రావణాన్ని 100

అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తే మొక్కల ఎదుగుదలకు, పూత, పిందె రాలకుండా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ద్రావణం 3 నెలల పాటు నిల్వ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఐసిఆర్‌పి సంతోషి, బిఐసిఆర్‌పి స్వర్ణజా, జయ, నిరోషా, రైతులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రతిభా పరీక్ష

విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి- కంచిలి

కంచిలి మండలస్థాయి స్పెల్ బి ఇంగ్లీష్ ప్రతిభా పరీక్షను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల నుంచి వచ్చిన సుమారు 150 మంది విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొన్నట్లు ఎంఇఒ ఎస్.శివరాం ప్రసాద్ తెలిపారు. 2వ తరగతి నుంచి 5వ తరగతి వరకు క్లాస్‌కు ముగ్గురు సభ్యులను ఎంపిక చేశారు. ఈ పరీక్షల్లో పాల్గొన్న వారిలో అంపురం, అర్జునాపురం, ఎస్.ఆర్.సి పురం, పురుషోత్తపురం, మఠం సరియా పల్లి, యక్కల, కొత్తంపురం, గోకర్ణపురం పాఠశాలల నుంచి విద్యార్థులు ఎంపికయ్యారు. వీరందరిని డివిజన్ స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చాణక్య, యూనియన్ నాయకులు బుడ్డెపు కామేష్ రెడ్డి, నల్లాన రవి, గోపి పాల్గొని సహకారం అందజేశారు.

అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి- బూర్జ

ఆమదాలవలస హైస్కూల్లో జరిగిన నియోజకవర్గ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మండలంలోని హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. వాలీబాల్, పరుగు పందెం, ఖోఖో తదితర ఆటల పోటీల్లో 17 విభాగాల్లో ప్రథమస్థానంలోనూ, 18 విభాగాల్లో ద్వితీయ స్థానంలోనూ, 17 విభాగాల్లో తృతీయ స్థానంలోనూ మొత్తం 52 స్థానాల్లో విజేతలుగా నిలిచారు. బాలుర జూనియర్ అథ్లెటిక్స్‌లో ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను

ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

హెచ్‌ఎం వై.మాలతి, గ్రామ సర్పంచ్ కొరికాన సీతారామరాజు, ఎస్ఎంసి చైర్మన్ ఆర్.జనార్దనరావు, పీడీ సునీత, పిఇటి అప్పన్న, మేరీ ప్రసాద్ తదితరులు అభినందించారు.

వీధుల్లో శుభ్రం చేయిస్తున్న వైద్యాధికారులు

బెజ్జిపురంలో స్క్రబ్ టైఫస్ కలకలం

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని బెజ్జపురంలో స్క్రబ్ టైఫస్ కలకలం రేగింది. గ్రామానికి చెందిన పిన్నింటి మల్లీశ్వరరావుకు స్క్రబ్ టైఫస్‌గా పరీక్షల్లో నిర్ధారణ అయింది. దీంతో గ్రామంలో శుక్రవారం కలకలం రేగింది. మల్లీశ్వరరావుకు పదిరోజుల క్రితం తన వ్యవసాయ కళ్లం వద్ద పేడ పురుగులాంటిది కుట్టింది. ఆయన దానిని పట్టించుకోకుండా ఎప్పటిలానే తన పనులు చేసుకుంటున్నాడు. ఇటీవల జ్వరం రావడం, తగ్గడం జరుతుండడంతో ఈనెల 10న గ్రామంలో 104 వాహనం సిబ్బంది పరీక్షలు నిర్వహించడంతో ఆ టెస్టుల్లో స్క్రబ్ టైఫస్‌గా నిర్ధారణ అవ్వడంతో జిల్లా వైద్య బృందాలు డిఎంఒ పి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో వైద్య బృందాలు శుక్రవారం గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి స్క్రబ్ టైఫస్‌గా నిర్ధారణ అయిన వ్యక్తికోసం వైద్య సిబ్బంది వారి



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న డిఎంఒ సత్యనారాయణ, సిబ్బంది

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యమని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో జనరల్ వార్డు విభాగాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రులు పేదలకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యం, విద్య, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వాస్పత్రులు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వాస్పత్రుల్లో నిర్మాణ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం అధిక మొత్తం నిధులు ఖర్చు

జనరల్ వార్డు విభాగాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రసన్నకుమార్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

రణస్థలం రూరల్: మండలంలోని కొండ ములగాం పంచాయతీకి చెందిన మాజీ ఎంపిటిసి దన్నాన వెంకటరత్నం కుమారుడు సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. ఆయనతో పాటు కూటమి నాయకులు ఉన్నారు.

నిత్యాన్నదానానికి వితరణ

కోటబొమ్మాళి: స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో జరుగుతున్న నిత్యన్నదానానికి మండలం కన్నేవలసకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు రావాడ రామ్మూర్తి రూ.20 వేలు వితరణగా శుక్రవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణకు అందజేశారు.

ఆర్థికసాయం అందజేస్తున్న సంఘ సభ్యులు

ఆర్థికసాయం

టెక్కలి: ఎచ్చెర్ల మండలం ముద్దాడ గ్రామానికి చెందిన సింధు నందన్ ఆరోగ్య పరిస్థితి మెరుగుకై ఆర్థిక సహకారాన్ని టెక్కలి అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో రూ.50 వేలు శుక్రవారం సింధు నందన్ తండ్రికి అందజేసినట్లు సంఘ అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. సింధు నందన్‌కు లివర్ మార్పిడి ఆపరేషన్ కోసం ఏడున్నర లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యుల సూచన మేరకు తమ సంఘం తరపున రూ.50 వేలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి లాడి కామేశ్వరరావు, సభ్యులు చిత్రాల సతీష్‌బాబు, ఉంగరాల గోవిందరావు, షావుకారు రాజేష్, ఆదినారాయణ, ఎం. సింహాచలం, అద్దాల వీరభద్రాచారి పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

జోనల్ లెవెల్ షాట్‌పుట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి దండు భరత్‌ను వివేకానంద భారతి స్కూల్ కరస్పాండెంట్ పేరాడ సోమేశ్వరరావు, ప్రిన్సిపాల్ డి.వనజనాభం అభినందించారు. శుక్రవారం నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పలాస నియోజకవర్గ స్థాయి అంతర పాఠశాలల బాలబాలికల ఆటల పోటీలో షాట్‌పుట్ సీనియర్ విభాగంలో భరత్ ప్రథమస్థానంలో నిలిచాడు. ప్రశంసాపత్రం అందుకున్నాడు.

కార్యకర్తలు హాజరు కావాలి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

పాతపట్నం నియోజకవర్గానికి చెందిన జనసైనికులు, వీరమహిళలు, మండల అధ్యక్షులు, క్రియాశీల వాలంటీర్లకు శనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు ఎచ్చెర్ల నియోజకవర్గం లావేరు వద్ద ఉన్న జనసేన నూతన కేంద్ర కార్యాలయం సమీపంలో సమావేశం నిర్వహించనున్నట్లు నియోజకవర్గ జనసేన నాయకులు కొరికాన భవాని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి జనసేన ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. అందరూ తప్పకుండా హాజరుకావాలని పాతపట్నం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి కొరికాన భవాని విజ్ఞప్తి చేశారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్‌డిఒ సాయి ప్రత్యూష

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, విలువైన జీవితంపై అవగాహన అవసరమని ఆర్‌డిఒ సాయిప్రత్యూష అన్నారు. ఆర్‌డిఒ కార్యాలయంలో ఎఐవైఎఫ్ మాదక ద్రవ్య నియంత్రణ ప్రచార పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సైతం విద్యార్థుల్లో మాదకద్రవ్యాలు వల్ల నష్టంపై ప్రచారం నిర్వహిస్తుందని అన్నారు. ఎఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ యువత మేలుకో మత్తు పదార్థాల నుంచి నిన్ను నువ్వు కాపాడుకో అంటూ ప్రచారం నిర్వహించారన్నారు. రాష్ట్ర సమితి ముద్రించిన పోస్టర్లను ప్రచారం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బి.సంతోష్, కొన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

శివాజీ దంపతులను సన్మానిస్తున్న విఠల్‌రావు తదితరులు

శివాజీ దంపతులకు సన్మానం

ప్రజాశక్తి- పలాస

స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీమంత్రి గౌతు శివాజీ దంపతులకు శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించడంతో పి.విఠల్‌రావు, నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సిఐ వై.రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శివాజీ దంపతులకు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. వారితో పాటు శ్రీశయన రాష్ట్ర నాయకులు బూరెల కృష్ణంరాజు, టిడిపి నాయకులు తమ్మినేని గంగారాం, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి- కంచిలి

మండలంలోని మకరాంపురం పంచాయతీ సానినపుట్టుగలో గుండెపోటుతో మద్దెల లక్ష్మణరావు, కిడ్నీవ్యాధితో బాధపడుతూ నర్తు జగ్గారావు ఇటీవల మృతి చెందడంతో మృతుల కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ ఎంపిపి ఇప్పిలి కృష్టారావు స్థానిక వైసిపి నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వజ్ర మృత్యుంజయరావు, గుమ్మడి రామదాసు, డొక్కరి బలరాం, నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు